


తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్

DAILY REPORT

THE LARGEST TELUGU DAILY NEWS PAPER

11 AM

సంపుటి:1 . సంచిక 178 బుధవారం,05-02-2025

Hyderabad · Rangareddy · Mahaboob Nagar · Medak · Karimnagar · Warangal · Khammam · Nalgonda. Adilabad. Nizamabad.


# తెలంగాణలో కలకలం.. బీఆర్ఎస్

## ఎమ్మెల్యే రాజీనామా ?



**తెలంగాణా బ్యూరో, డైలీ రిపోర్ట్, ఫిబ్రవరి05:**
తెలంగాణ రాష్ట్రంలో కలకలం చోటుచేసుకుంది. గులాబీ పార్టీ నుంచి జంపాయి కాంగ్రెస్ లో చేరిన పదిమంది ఎమ్మెల్యేలకు... పదవి గండం నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు కూడా ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసింది. కచ్చితంగా ఈ పదిమంది ఎమ్మెల్యేలపై యాక్షన్ తీసుకోవాలని... పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల కేసులో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ నేపథ్యంలోనే.. పార్టీ ఫిరాయించిన పదిమంది ఎమ్మెల్యేలకు తెలంగాణ అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు కూడా జారీ చేశారు.

అసలు పార్టీ ఎందుకు మారారు...? దాని వెనుక ఉన్న అసలు నిజం ఏంటి అనే దానిపైన.... క్లారిటీ ఇవ్వాలని... పదిమంది ఎమ్మెల్యేలకు అసెంబ్లీ సెక్రటరీ నోటీసులు జారీ చేశారు. అయితే ఇలాంటి నేపథ్యంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆయన రాజీనామా చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నారట. అసెంబ్లీ లేదా సుప్రీంకోర్టు వేటు వేయకముందే... రాజీనామా చేస్తే ఓ పని అయిపోతుందని అనుకుంటున్నారట పోచారం శ్రీనివాస్ రెడ్డి.

అయితే దీనిపై వారం రోజుల కిందటే ఆయన నిర్ణయం తీసుకున్నారట. కానీ తెలంగాణ కాంగ్రెస్ నేతలు మాత్రం పోచారం శ్రీనివాస రెడ్డిని అడ్డుకున్నట్లు సమాచారం అందుతుంది. అయితే తాజాగా సుప్రీంకోర్టు సీరియస్ కావడం... అలాగే తెలంగాణ అసెంబ్లీ కార్యదర్శి కూడా నోటీసులు ఇవ్వడంతో.... పోచారం శ్రీనివాస్ రెడ్డి వ్యవహారం పెనం నుంచి పొయ్యిలో పడ్డట్టు అయింది.

ఇక ఇప్పటికైనా రాజీనామా చేయాల్సిందేనని పోచారం శ్రీనివాస్ రెడ్డి ఓ నిర్ణయానికి వచ్చారట. ఇవాళ లేదా రేపు... తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయబోతున్నారట పోచారం శ్రీనివాస్ రెడ్డి. ఈ మేరకు తన అనుచరులతో సమావేశం కూడా నిర్వహించినట్లు వార్తలు వస్తున్నాయి. ఒకవేళ ఆయన రాజీనామా చేస్తే... మిగతా 9 మంది ఎమ్మెల్యేలు కూడా అదే బాటలో వెళ్లి అవకాశాలు ఉన్నాయని గులాబీ పార్టీ నేతలు భావిస్తున్నారు. మరి దీనిపై ఏం జరుగుతుందో చూడాలి.

మొత్తం 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిలో కడియం శ్రీహరి, దానం నాగేందర్, కాలే యాదయ్య ప్రకాశ్ గౌడ్, గూడెం మహిపాల్ రెడ్డి, పోచారం శ్రీనివాసరెడ్డి, తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అరికెపూడి గాంధీ, సంజయ్ కుమార్ ఉన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అసెంబ్లీ స్పీకర్ కు బీఆర్ఎస్ ఫిర్యాదు చేసింది. అయితే స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో హైకోర్టు, సుప్రీంకోర్టును బీఆర్ఎస్ నేతలు ఆశ్రయించారు.